సమష్టి కృషితోనే స్వచ్ఛత..పచ్చదనం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా మొక్కల పంపిణీ. చెత్త వ్యర్థాల తొలగింపు

కుషాయిగూడ: సమష్టి కృషితోనే స్వచ్ఛత, పచ్చదనం సాధ్యమవుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్, వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలు సుభిక్షంగా ఉండాలంటే మొక్కలను తప్పనిసరిగా నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. అలాగే వ్యక్తిగత ఇంటి శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం నాలాలో వ్యర్థాల తొలగింపును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీసీ ముకుంద్‌రెడ్డి, ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి జంపాల్‌రెడ్డి, దూసరి నవీన్‌గౌడ్, గడియారం రామకృష్ణ, శేఖర్‌గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నాలాలో వ్యర్థాలు వేస్తే చర్యలు

మల్లాపూర్: ఓపెన్ నాలాలో వ్యర్థాలు, చెత్తను వేసే వారిపై చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. భవానీనగర్ కమాన్ వద్ద ఉన్న ఓపెన్ నాలాలో వ్యర్థాలు ఎత్తివేస్తున్న పనులను కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈ హరి హల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు భిక్షపతి, రామారావు, కాలనీ వాసులు అల్తాఫ్, ప్రవీణ్ కుమార్, ఎండీ. బాబు, వీరస్వామి, కోటేశ్వరి, శ్రీను, రఘు, శ్రవణ్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వివేక్‌నగర్‌లో..

రామంతాపూర్ : ఇంట్లో పేరుకుపోయిన చెత్తను ఓపెన్ నాలాల్లో, డ్రైనేజీల్లో అవగాహన లేకుండా వేస్తున్నారని, అటువంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి హెచ్చరించారు. డివిజన్ పరిధిలోని వివేక్‌నగర్‌లో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాలాలు, డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే పనులను ఆమె పర్యవేక్షించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ అంజనేయులు ఈఈ నాగేందర్, ఏఈ శ్వేతాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సహకరించాలి

మల్కాజిగిరి: అధికారులకు ప్రజలు సహకరించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని గీతానగర్‌లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యకమాన్ని గురువారం నిర్వహించారు. ఓ వీధి సమీపంలోని హోటల్, ఆస్పత్రి, పాఠశాల, అపార్ట్‌మెంట్‌వాసులు చెత్తా చెదారం పడేడడంతో వారిని పిలిచి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ అజయ్, ఎస్‌ఎస్ శ్రీనివాస్, ఎస్‌ఎఫ్‌ఐ గిరి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..

ఉప్పల్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో వ్యర్థాల తొలగింపు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈలు చందన, నిఖిల్ రెడ్డి, నాయకులు ప్రవీణ్, శ్రీనివాస్‌యాదవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.



సాయిరాంనగర్‌లో వ్యర్థాల తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత



హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్



అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్, అధికారులు



పరిశీలిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం



విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

మౌలాలి : మౌలాలి డివిజన్ భరత్‌నగర్‌లో శ్రీ మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దంపతులు, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతా శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్మాణానికి రూ. 2 లక్షలు విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు



రామంతాపూర్ : ఉప్పల్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో గురువారం శ్రావణ బోనాల ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ ప్రాంగణంలోని అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేందర్, టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటరమణ, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ర్యాలీలో పాల్గొన్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: పరిసరాల పరిశుభ్రతకు మరింత కృషి చేద్దామని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో గురువారం 4, 6, 17, 18, 28 డివిజన్‌లలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్ గౌడ్, కార్పొరేటర్లు పాగుల నర్సింహారెడ్డి, పులకండ్ల హేమలతా జంగారెడ్డి, చీరాల నర్సింహ్మ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి



సీఐకి వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

రామంతాపూర్ : ఉప్పల్ మండలంలో గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రతినిధులు గురువారం ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, ఇతర సంస్థల ప్రతినిధులు తరచూ డబ్బులు ఇవ్వాలంటూ చందాల పేరిట వేధిస్తున్నారని వివరించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఉపేందర్, వెంకటేశ్వర రావు, కిరణ్‌కుమార్, బుచ్చిరెడ్డి, రాంరెడ్డి, సోమశేఖర్‌గౌడ్, వెంకన్నగౌడ్, శివకుమార్, కబీర్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న రాజ్యలక్ష్మి

మౌలాలి : వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి గురువారం కమిషనర్ ఆమ్రపాలిని కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కాకతీయనగర్ నుంచి నాగలక్ష్మీ ఫంక్షన్ హాల్ వరకు రోడ్డు పనులకు, అలాగే శివనగర్ బాక్స్ డ్రైన్, టెలికాం కాలనీ, సూర్యనగర్, ఎన్‌బీహెచ్ కాలనీస్ పెండింగ్ ఫైల్స్, బడ్జెట్ ఇవ్వాలని కోరామన్నారు. కార్యక్రమంలో సాయి సురేశ్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

15 నుంచి బ్రహ్మోత్సవాలు షురూ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఈవో, ప్రధాన అర్చకుడు

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రవీందర్‌రెడ్డి, ప్రధాన అర్చకుడు ముడుంబై వెంకటరమణాచార్యులు తెలిపారు. ఆలయ ఆవరణలో బ్రహోత్సవాల కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీ సాయంత్రం విశ్వక్సేన ఆరాధన, అంకురార్పణ, ధ్వజపటా దివాసం, 16 న గరుడహోమం, శేషవాహన సేవ, 17 న శ్రీనివాసకల్యాణం, హనుమంతసేవ (రథోత్సవం), 18 న సుదర్శన హోమం, పుష్పయాగం 19న ఉత్సవాంతస్నపనంతో బ్రహోత్సవాలు ముగుస్తాయన్నారు. పూజల్లో పాల్గొనే భక్తులు దేవస్థానంలో సంప్రదించాలని సూచించారు. అర్చకులు తులసీ రమణాచార్యులు, వేణుగోపాలాచార్యులు, క్లర్క్ సుధాకర్, మాజీ చైర్మన్లు ఉమేశ్‌సింగ్, రాందాస్ సంతోష్, మాజీ సభ్యులు రత్నాకర్‌రావు, గణేశ్, సానాది శంకర్, భక్తులు సంజయ్‌గుప్తా, రాజేశ్‌గౌడ్, మాధవి పాల్గొన్నారు.



శ్రావణ మాసంలో నిర్వహించే ఉప్పల్ మహంకాళి అమ్మవారి బోనాలను గురువారం వైభవంగా నిర్వహించారు. శివసత్తుల పూనకాల మధ్య అమ్మవారికి బోనాలను సమర్పించారు. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. – ఉప్పల్

10 శాతం రాయితీతో ఆర్టీసీ బస్సులు

బోడుప్పల్: వివాహ శుభకార్యాలు, విహార యాత్రలకు ఆర్టీసీ సంస్థ 10 శాతం రాయితీతో అద్దె బస్సులను అందిస్తుందని చెంగిచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కవిత గురువారం తెలిపారు. రాయితీతోపాటు డిపాజిట్ లేకుండా ఆర్డినరీ, మెట్రో బస్సులను అందిస్తున్నామన్నారు. ఈనెల 9వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు బుక్ చేసుకుంటే ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు 78930 88433, 7382817239 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి



విరాళాలు సేకరిస్తున్న నాయకులు

కాప్రా: కేరళలోని వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విలయానికి వందల మంది ప్రాణాలు కోల్పోయారని, జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఈసీఐఎల్ ప్రాంతంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విపత్తు సమయాల్లో యావత్ ప్రజలంతా ఐక్యతతో బాధితులకు సహాయసహకారాలు అందించాలని కోరారు. దేశంలోని ప్రతి పౌరుడు ఈ బాధ్యతను తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ధర్మేంద్ర, సత్యప్రసాద్, సతీష్ కుమార్, మహేష్, సొహైల్, కిరణ్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులకు న్యాయం చేయాలి



కమిషనర్ ఆమ్రపాలికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: ప్రజాపాలన దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని కోరుతూ మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి సర్కిల్‌లో సుమారు 77 వేల దరఖాస్తులు రాగా గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ వివరాలు హడావిడిగా ఎంట్రీ చేయించడంతో సుమారు 5500 మంది వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదన్నారు. తిరిగి వారి వివరాలు నమోదు చేయాలని కోరామన్నారు. సంబంధిత విభాగం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారికి ఆదేశాలు ఇస్తామని ఆమె హామీ ఇచ్చారని తెలిపారు.

108లో ఉద్యోగ అవకాశాలు

మేడ్చల్: ఈఎంఆర్‌ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థలోని 108 కాల్ సెంటర్‌లో పలు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సంస్థ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్‌షాహిద్ తెలిపారు. శుక్రవారం నుంచి ఈ నెల 31 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్యాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్‌లు ఉద్యోగాలకు అర్హులని తెలిపారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం' ఫొటోలకే పరిమితం

బీజేపీ మహిళా కార్పొరేటర్లు



కమిషనర్ ఆమ్రపాలికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

రామంతాపూర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఫొటోలకే పరిమితమైందని బీజేపీ కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి విమర్శించారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో గురువారం కమిషనర్ ఆమ్రపాలికి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రేటర్‌లో ఇండ్ల పన్నులు రికార్డు స్థాయిలో వసూలు చేస్తున్నారే తప్ప సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. కుక్కల, దోమల బెడద, డ్రైనేజీ రోడ్ల సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలన్నారు.

బీజేపీ నేతల నిరసన



నివాళులర్పిస్తున్న నాయకులు

మల్లాపూర్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ గురువారం సాయంత్రం నాచారంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. దాడుల్లో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు ప్రకాష్, నాయకులు రాగిరి మోహన్‌రెడ్డి, అనితారెడ్డి, రవికాంత్, నవీన్, అభిషేక్‌గౌడ్, రాజిరెడ్డి, శేఖర్‌రెడ్డి, మంజువాణి, శ్రీపాల్, దయాగౌడ్, అన్వర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాక్షికంగా ఆటో దగ్ధం



మల్లాపూర్: ఇంటి ముందు పార్కింగ్ చేసిన ఆటో పాక్షికంగా దగ్ధమైంది. ఈ ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్‌లో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఓల్డ్ మల్లాపూర్ కౌండిన్య భవన్ సమీపంలో రంజిత్ తన ఆటోను(టీఎస్04యూసీ9615) ఇంటి ముందు పార్కింగ్ చేశాడు. బుధవారం రాత్రి 1:30 నిముషాలకు టైరు పేలిన శబ్దం రావడంతో అతను బయటికి వచ్చి చూసేసరికి అప్పటికే ఆటో దగ్ధమవుతుంది. వెంటనే నీళ్లు చల్లడంతో పాక్షికంగా దగ్ధమైంది. ఈ సమయంలో కరెంట్ పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నాచారం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. ఆకతాయిలు చేశారా? లేదా కావాలనే రంజిత్‌పై కోపంతో ఎవరైనా ఆటోను దగ్ధం చేశారా? అనే కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దీన్‌యాళ్ నగర్‌లో ఎమ్మెల్యే పర్యటన



నాలాలో పూడికతీత పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

మౌలాలి : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధికారులతో కలిసి గురువారం దీన్‌యాళ్‌నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా నాలా పూడికతీత పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టడుగు నుంచి పూడిక తీసి నాలా పనులు చేపట్టాలని సూచించారు. గతంలో నాలా పూడిక తీయకుండా ఉండడంతోనే చెత్త పేరకుపోయి వరద రోడ్లపైకి వచ్చి సుమేధ ఉదంతం జరిగిందని, ఇకపై అలాంటి ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నాని పేర్కొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే



కుషాయిగూడ: పేద ప్రజల కోసం ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో ముషీరాబాద్ కేర్ ఆసుపత్రి, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సహకారంతో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. బీపీ, షుగర్, థైరాయిడ్, దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు సాయి, గీతిక, ఆసుపత్రి మేనేజర్ నాగరాజు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన



వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు

రామంతాపూర్ : వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న అన్నారు. డివిజన్ పరిధిలోని సత్యానగర్‌లో ప్రతిమ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. టుడీ, ఈకో, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

రిపోర్టర్‌పై కేసు

దుండిగల్: తహసీల్దార్ విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా రోడ్డు పనులు నిలిపివేయాలని ఇబ్బందులుకు గురి చేస్తున్న రిపోర్టర్‌పై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బహదూర్‌పల్లిలోని గాయత్రినగర్‌లో రూ.60 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు వేస్తున్నారు. అయితే పీడీఎఫ్ పత్రికలో పని చేస్తున్న ఓ రిపోర్టర్ తరుచూ తనకు ఫోన్ చేసి రోడ్డు పనులు నిలిపేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, అలాగే తన విధులకు ఆటంకం కలిగిస్తున్నడని గండిమైసమ్మ-దుండిగల్ మండల తహసీల్దార్ ఎస్‌ఏ మతిన్ హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు ఆదేశాలతో దుండిగల్ పోలీసులు విలేకరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.